

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 29 అక్టోబర్ 2026





# ఘనంగా 'ఆదర్శ కుటుంబం - హౌస్ నెం. 47' ప్రీ రిలీజ్ వేడుక

## 'ఆదర్శ కుటుంబం' మీ అందరికీ ఖచ్చితంగా నచ్చుతుంది సిక్సర్ కొట్టబోతున్నాం : విక్టరీ వెంకటేష్

### ఒక సామాన్యుడు తెగిస్తే కుటుంబం కోసం ఎంతదూరం వెళ్తాడో అదే ఈ 'ఆదర్శ కుటుంబం' : మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం – హౌస్ నెం. 47'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయిక. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో నారా రోహిత్, నివేదా పేతురాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# "కిల్లర్" సినిమా

## సెకండాఫ్ ట్విస్ట్ చెప్పిన వారికి కోటి రూపాయల బహుమతి

జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్ లో నటిస్తున్న సెన్సేషనల్ సై ఫై థ్రిల్లర్ మూవీ "కిల్లర్". ఈ చిత్రంలో మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, అయినాబత్తిన దశరథ మాధవ్, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. "కిల్లర్" సినిమా ఈ నెల 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ రాబోతోంది. ఓవర్సీస్ లో "కిల్లర్" మూవీని ఓఎంజి పిక్చర్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ రోజు ఈ సినిమా కోటి రూపాయల కాంటెస్ట్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు.

# 'హై'

## నవంబర్ 27న రిలీజ్



బ్లాక్‌బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడితో కలిసి పనిచేసి, పలు బ్లాక్‌బస్టర్ సినిమాలకు కో-రైటర్‌గా తనదైన గుర్తింపు తెచ్చుకున్న ఎస్ కృష్ణ 'హై' సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ సినిమాకు ఆయనే కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలు చేపట్టడంతో పాటు కీలక పాత్రలోనూ నటిస్తున్నారు. హరీష్ పెద్ది, శేఖర్ దివ్వెలతో కలిసి కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇమేజ్‌స్పార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, మైరా క్రియేషన్స్ బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ సినిమా ఎమోషన్స్, డ్రామా, హై ఎనర్జీ మూమెంట్స్‌తో ప్రేక్షకులను అలరించనుంది. అనన్య శర్మ, ఎస్ కృష్ణ, పల్లవి దొర, కృష్ణ కమల్, సాయి కృష్ణ, రేవంత్ (బుల్లిరాజు) కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


# 'దొంగ నా కొడుకు'

## చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది

### మౌళి తనూజ్ ప్రశాంత్, శ్రీను కంబాల, మైత్రీ మూవీ మేకర్స్ 'దొంగ నా కొడుకు' నుంచి రామ్ మిరియాల వాయిస్‌తో జోష్ ఫుల్ 'ఓ మై గాడ్' సాంగ్ లాంచ్




పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ సినిమాలతో పాటు కంటెంట్ ఉన్న చిత్రాలను కూడా ప్రోత్సహిస్తోంది. ఈ బ్యానర్‌పై రూపొందుతున్న తాజా చిత్రం 'దొంగ నా కొడుకు'. మౌళి తనూజ్ ప్రశాంత్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాతో శ్రీను కంబాల దర్శకుడిగా పరిచయమవుతున్నారు. నవంబర్ 13న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభిస్తూ ఫస్ట్ సింగిల్ 'ఓ మై గాడ్'ను విడుదల చేశారు.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 29 అక్టోబర్ 2026






Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 29 అక్టోబర్ 2026

# పుట్టినరోజు వేళా హీరో, దర్శకుడు షిరాజ్ మెహదీ ఆవేదన

- 'ఓ అందాల రాక్షసి'కి థియేటర్లు ఏవీ?
- చిన్న సినిమాలకు అన్యాయం జరుగుతోంది
- టాలీవుడ్‌లో చిన్న సినిమాల పరిస్థితి రెడ్ అలర్ట్..మన సినీ వ్యవస్థలో మార్పులు రావాలి
- ఏడాదిన్నరగా ఒంటరి పోరాటం చేస్తున్నా స్పందన లేదని ఆరోపణ
- చిన్న సినిమాల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్: పుట్టినరోజు వేడుకల వేళ ఆనందంగా ఉండాల్సిన హీరో, దర్శకుడు షిరాజ్ మెహదీ.. తన సినిమా విడుదలకు ఎదురవుతున్న అడ్డంకులను ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎంతో కష్టపడి రూపొందించిన 'ఓ అందాల రాక్షసి' చిత్రానికి థియేటర్లు కేటాయించడం లేదని, చిన్న సినిమాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని 'అఆ సినీ స్టూడియోస్'లో మీడియా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు, ప్రెస్‌మీట్‌లో తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించారు.

### టాలీవుడ్‌లో రెడ్ అలర్ట్!

ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని షిరాజ్ మెహదీ అన్నారు. నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో శ్రమించి సినిమాలు రూపొందిస్తున్నా.. వాటిని ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లేందుకు సరైన అవకాశాలు లభించడం లేదని పేర్కొన్నారు. వంద సినిమాలు విడుదలైతే రెండు, మూడు చిత్రాలకే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోందని, మిగిలిన సినిమాలు థియేటర్ల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు. పెట్టుబడులు తిరిగి రాక నిర్మాతలు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఇతర ఆదాయ మార్గాలు కూడా అందుబాటులో లేకపోవడంతో పరిశ్రమలో అనిశ్చితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

### 'ఓ అందాల రాక్షసి'కి థియేటర్లేవీ?

తన సినిమా 'ఓ అందాల రాక్షసి' విడుదల కోసం గత కొంతకాలంగా ప్రయత్నిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో థియేటర్లు లభించడం లేదని షిరాజ్ మెహదీ తెలిపారు. గత నాలుగైదేళ్లుగా చిన్న సినిమాలకు థియేటర్ల కేటాయింపు కష్టంగా మారిందని, హైదరాబాద్‌లోనూ పరిమిత సంఖ్యలో స్క్రీన్లు మాత్రమే లభిస్తున్నాయని ఆరోపించారు. థియేటర్లలో ప్రదర్శనకు సంబంధించిన వివరాలు చివరి నిమిషం వరకు తెలియకపోవడం వల్ల నిర్మాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తన చిత్రానికి ఆడియో, ఓటీటీ, శాటిలైట్, ఇతర భాషల హక్కుల విషయంలోనూ ఆశించిన అవకాశాలు లభించలేదని పేర్కొన్నారు.

### ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఆవేదన

చిన్న సినిమాల సమస్యలపై పలుమార్లు ప్రెస్‌మీట్లు, ఇంటర్వ్యూల ద్వారా తన అభిప్రాయాలను వెల్లడించినప్పటికీ ఫిల్మ్ ఛాంబర్ నుంచి కనీస స్పందన కూడా రాలేదని షిరాజ్ మెహదీ అన్నారు. సంబంధిత సంస్థలు, సినీ రంగ ప్రముఖులకు నోటీసులు, ఫిర్యాదులు అందించినా పరిష్కారం లభించలేదని ఆరోపించారు. న్యాయం కోసం న్యాయపరమైన మార్గాలను కూడా ఆశ్రయించానని, అయినప్పటికీ తన సమస్యకు పరిష్కారం దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాదిన్నరగా ఒంటరిగానే పోరాటం చేస్తున్నానని, చిన్న నిర్మాతలకు న్యాయం జరిగే వరకు తన ప్రయత్నాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు.






### పరిశ్రమలో మార్పు రావాలి

ఊటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అనంతరం దుబాయ్‌లో హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ అభ్యసించానని, ఆ తర్వాత దర్శకత్వంలో శిక్షణ తీసుకుని సినీ పరిశ్రమలోకి వచ్చానని షిరాజ్ మెహదీ వివరించారు. 'పాడుచీకటి', 'కేఎస్ 100', 'యు ఆర్ మై హీరో', 'పౌరుషం', 'ఓ అందాల రాక్షసి' వంటి చిత్రాలతో తన సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలో నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ న్యాయమైన అవకాశాలు లభించే వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు.

### సీఎం జోక్యం చేసుకోవాలి

చిన్న సినిమాల సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించాలని షిరాజ్ మెహదీ విజ్ఞప్తి చేశారు. థియేటర్ల కేటాయింపు, సినిమా విడుదల, ఇతర హక్కులకు సంబంధించిన సమస్యలపై సమగ్రంగా పరిశీలించి, చిన్న నిర్మాతలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీకి అవకాశం కల్పించి, చిన్న సినిమాలు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చేలా విధానపరమైన మార్పులు తీసుకురావాలని సూచించారు. మంచి సినిమాలు రూపొందించే వారికి సరైన అవకాశాలు లభించినప్పుడే తెలుగు చిత్ర పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 29 అక్టోబర్ 2026


# నటి పొన్నూరు ఆశ పుట్టినరోజు వేడుకలు ఘనంగా

## నటీనటుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు

నటి పొన్నూరు ఆశ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. హ్యూమన్ రైట్స్ సభ్యురాలిగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకురాలిగా కొనసాగుతున్న ఆశ జన్మదిన వేడుకలకు పలువురు సినీ నటీనటులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో పాటు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నటీనటుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు సందడిగా సాగాయి.

ఈ కార్యక్రమంలో TMTDAU అధ్యక్షుడు రాజశేఖర్, విజయచిత్ర ఎడిటర్ గుర్రపు విజయ్ కుమార్, గోవింద శ్రీనివాస్,SRS ప్రసాద్, విద్యాసాగర్, రామ్మోహన్ దశరథ్, శ్రీనివాస్ రాథోడ్, విజయభాస్కర్, ఫణి, ఆకెళ్ళ, పద్మ , పద్మ రెడ్డి, మాధవి, కొరిగ్రాఫర్ తాజ్, సైదులు, కిషోర్ దాస్, వినోద్ ముఖేష్, మహేష్, కేపీ రెడ్డి, సౌదామిని, శోభ మొదలగు వారు హాజరై ఆశాకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు







Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /గురువారం 29 అక్టోబర్ 2026



SMT MAMATHA presents
HAARIKA & HASSINE CREATIONS

NIZAM
RELEASING THROUGH
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

NIZAM
BOOKINGS OPEN
TODAY
AT 2:49 PM
EXCLUSIVELY ON
district

S. RADHA KRISHNA
(CHINABABU)

TRIVIKRAM

ఆదర్శ కుటుంబం
హౌస్ నెం.47
AK- 47

THAMAN S RAVI K CHANDRANisc NAVIN NOOLI A.S.PRAKASH
KEVIN KUMAR NIKHIL KODURU

30TH OCT
IN CINEMAS
WORLDWIDE

ADITYA MUSIC Z సినిమాలు Z తెలుగు

Disney Hotstar PHF NETFLIX

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు





ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 29 అక్టోబర్ 2026